ఉట్నూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్ : దంతన్‌పెల్లిలో..

దస్తురాబాద్ : రేవోజిపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ సేవలు మరువలేనివి

- ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ఉట్నూర్, డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు మరువ లేనివని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ 67వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులర్పించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులు, విధులు కల్పించారన్నారు. ఎంపీడీవో తిరుమల, వైస్ ఎంపీపీ బాలాజీ, ఈజీఎస్ ఎపీవో రజినీ కాంత్, సర్పంచ్ హరినాయక్, ధర్మనాయక్, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్, ఆశన్న, కార్యకర్తలు పాల్గొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ వాగ్మారే జగ్జీవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ సామ ప్రభాకర్ రెడ్డి, నాయకులు ప్రజ్ఞాశీల్, బండి విజయ్, కాటం రమేశ్, కొల్లూరి స్వామి, వీరయ్య, నాతరి రమేశ్, నాయకులు, యువకులు, తదితరులున్నారు.

ఉట్నూర్ మండలంలో..

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 6 : దంతన్‌పెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. శ్యాంపూర్, సాలేవాడ, నర్సాపూర్(బీ), ఉమ్రి, ఏందా గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మునీర్, గ్రామాధ్యక్షుడు సులేమన్ యాపై, దాసరి సత్యం, డొల్కల యేసు, వహీద్, నరటి రవి, జిల్లపెల్లి సురేశ్, సాదుల్ల, అర్షద్, మోతీలాల్, కుర్షిద్, ఎల్లయ్య, షంషు, రోహిత్, సుమన్, అనిల్, శ్రీనివాస్ యాదవ్, రజాక్, కరీం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, డిసెంబర్ 6 : మండల కేంద్రం తోపాటు సట్వాజిగూడ, శంకర్‌గూడ, బుర్సన్ పటార్, మర్కాగూడ గ్రామాల్లో దళితుల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. మండల కేంద్రంలో నాయకులు, అధికారులు, దళితులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కోసం కృషి చేయాలన్నారు. వాగ్మారే కామ్‌రాజ్, రాజ్‌వర్ధన్, శివాజీ, దిలీప్‌మోరే, లహుదాస్, ఉత్తం కాంబ్లే, భావ్‌రావ్, సత్యానంద్, శుధోధన్, దత్తా, సునీల్, చిత్తు, ఉత్తముకాడే, కిషన్, నాగోరావ్, దళితానంద్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, డిసెంబర్ 6 : అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఖానాపూర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సతీశ్, సంతోష్, శంకర్, రాజేశ్వర్, రాజగంగన్న, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, డిసెంబర్ 6 : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలు గ్రామాల్లో దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు వర్ధంతిని నిర్వహించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నర్సింగ్ రమేశ్, నాయకులు జడ ఇందూర్‌నేత, నాయకులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, డిసెంబర్ 6 : మండల కేంద్రం తోపాటు మున్యాల, రేవోజిపేట, గొడిసెర్యాలతో పాటు పలు గ్రామాలోల అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటం, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, సర్పంచ్ దుర్గం శంకర్, ఏఈవో తిరుపతి, ఏపీఎం గంగాధర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మునేసుల శైలేందర్, గ్రామ అధ్యక్షుడు చెవుల మద్ది నర్సయ్య, వెంకటాజం, రాధిక, శ్రీదేవి, సత్యం,వరుణ్య, సుద్దాల రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లిలో..

కడెం : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), డిసెంబర్ 6 : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ చిన్నరామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, కొండ్ర రమేశ్, గోపిడి గంగారెడ్డి, కార్యదర్శి వీణారెడ్డి, సాయేందర్, ఫసి, సాగర్, బర్కుంట నరేందర్, గడ్డం శ్రీధర్, బర్కుంట లక్ష్మణ్, బర్కుంట ప్రకాశ్, బర్కుంట గంగారాం, బర్కుంట రాము, మాడెగాం గంగారాం, ప్రకాశ్, రాజన్న, అర్ల అశోక్, గడ్డం అశోశ్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో..

బాసర, డిసెంబర్ 6 : బాసర ఆర్జీయూకేటీలో బుధవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ వెంకటరమణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్ దావులు, అసోసియేట్ డీన్స్ డా. నాగసాయి, డా. దత్తు, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ కో కన్వీనర్ డా. విఠల్, వసంత్‌బాబు, పీఆర్‌వో డా. విజయ్‌కుమార్, శాంబాబు, తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి కరాటేలో ప్రతిభ

ప్రతిభ చూపిన అమ్ముల నర్సింహ స్వామి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 6 : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు డిసెంబర్ 5, 6 తేదీల్లో నిర్వహించారు. నిర్మల్‌లోని సెయింట్ థామస్ పాఠశాలకు చెందిన అమ్ముల నర్సింహ స్వామి అండర్ 14, 25 కేజీల విభాగంలో ప్రతిభ చూపి రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. విద్యార్థిని ప్రిన్సిపాల్ సెబస్టిన్, జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తేజేందర్ సింగ్ బాటియా, అమ్ముల భూషణ్, శ్రీకాంత్, సోమేశ్వర్ అభినందించారు.

రగ్బీ ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి ఎంపిక పోటీలు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 6 : నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రగ్బీ అండర్ 14 జోనల్ స్థాయి ఎంపిక పోటీలు బుధవారం నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి పలువురు బాలబాలికలు పాల్గొని ప్రతిభ చూపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 10 నుండి 12 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి రమణా రావు,పీడీ భూమన్న, అన్నపూర్ణ, రామారావు, జమున, సంజు, వంశీ, శ్వేత, సంజీవ్, గంగాధర్ తదితరులున్నారు.

ఎంపికైన బాలబాలికలు

జాతీయ స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు జిల్లా విద్యార్థి ఎంపిక

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 6 : హైదరాబాద్ లోని బేగంపేటలో గల సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్‌లో రాష్ట్ర స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలను ఈనెల 5న నిర్వహించారు. ఈపోటీలకు నిర్మల్ జిల్లా నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. జడ్పీహెచ్ ఎస్ దిలావర్‌పూర్ పాఠశాలకు చెందిన ఎం సుమిత్, గైడ్ టీచర్ శ్రీ ప్రియ సలహాతో పూల వ్యర్థాల వినియోగం అనే ప్రాజెక్ట్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఇతడితో పాటు ముగ్గురు విద్యార్థులు అలియన సుమ శ్రీ చైతన్య హైస్కూల్ వైశాలి, వాసవి మాడల్ స్కూల్ సుచరిన్ విజయ హైస్కూల్ నుంచి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శన చేపట్టారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని, రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులను గైడ్ టీచర్లను డాక్టర్ రవీందర్ రెడ్డి అభినందించారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

భైంసా, డిసెంబర్ 6 : డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన వచ్చినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ అమృత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భైంసా నుంచి హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్సును నడపాలని, అబ్దుల్లాపూర్ మీదుగా లోకేశ్వరానికి బస్సు నడపాలని, భైంసా నుంచి నిర్మల్ మీదుగా హైదరాబాద్‌కు సర్వీసులు నడపాలని, సోనారి, కుభీర్ మీదుగా హిమయత్‌నగర్‌కు బస్సు నడపాలని, గడ్‌చాంద నైట్ సర్వీస్ నడపమని పలువురు కోరారని అన్ని పరిశీలించి చూస్తామన్నారు. గడ్‌చాంద నైట్ సర్వీస్‌ను కలెక్షన్ లేక క్యాన్సల్ చేశామని తెలిపారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం

భైంసా, డిసెంబర్ 6 : భైంసాలో బుధవారం ఎస్ఎస్ కాటన్ ఫ్యాక్టరీలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. కొనుగోలు ప్రారంభం సందర్భంగా క్వింటాలుకు రూ. 7,020 అందించారు. ఇందులో మార్కెట్ సిబ్బంది శ్రీనివాస్, రైతులు, తదితరులు ఉన్నారు